నవభూమి
హైదరాబాద్
13 ఏప్రిల్,2025 ఆదివారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


### పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ సీఎం చేతిలో

# కీలుబొమ్మ

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- చర్చకు నేను సిద్ధం మీరు వస్తారా
- దుమ్ము ఉంటే 400 ఎకరాల భూమి విషయంలో శ్వేత పత్రం విడుదల చేయాలి




**హైదరాబాద్ -ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)** నగరంలోని బిఆర్ఎస్ భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ కంచె గచ్చిబౌలి భూమిలో ప్రభుత్వ కుంభకోణాన్ని బట్టబయలు చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చూపిన ఆధారాలపై కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కనీస అవగాహన లేదనేది వారి మాటలను బట్టే అర్థం అవుతుంది. గతంలో ముఖ్యమంత్రి, మంత్రుల నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తే సరిదిద్దేందుకు పార్టీలోని సీనియర్లు, కీలక పదవుల్లో ఉన్నవారు అడ్డుకునేవారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పిసిసి అధ్యక్షులుగా ఉన్న కేశవరావు గారు అనేక మార్లు ప్రభుత్వ నిర్ణయాలను సర్దితే వారని, కానీ నేడు ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వం బదనామవుతున్న పిసిసి అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ నిర్ణయాలను సరిదిద్దకపోగా, సీఎం రేవంత్ రెడ్డి ఆడినట్లు ఆడుతూ కీలుబొమ్మగా మారారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై రేవంత్ రెడ్డిని అడగాల్సిన ప్రశ్నలను మహేష్ కుమార్ గౌడ్ కేటీఆర్ ని అడగడం ఏంటి. ప్రభుత్వ కుంభకోణాలను బయట పెడుతున్న మా నాయకులు కేటీఆర్ ని బెదిరించే విధంగా మీరు త్వరలోనే జైలుకు వెళ్తారు అంటూ బెదిరింపులకు పాల్పడం ఏమిటి..? కంచ గచ్చిబౌలి విషయంలో ఎటువంటి కుంభకోణం జరగకపోతే మా ప్రభుత్వంలో ఎటువంటి కుంభకోణం జరగలేదని 400 ఎకరాల వ్యవహారంపై చేత పత్రం విడుదల చేయండి. గతంలో కూడా ప్రభుత్వం తీసుకున్న అసమర్థ, అనాలోచితం నిర్ణయాలను బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా మా నాయకులు కేటీఆర్, హరీష్ రావు గార్లు ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ప్రభుత్వం తప్పించుకున్న ధోరణి అవలంబిస్తూ నేడు బెదిరింపులకు పాల్పడుతుంది. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర మా పార్టీ నాయకులు కెసిఆర్, కేటీఆర్ గార్లది. మా బిఆర్ఎస్ పార్టీది. 400 ఎకరాల భూ కుంభకోణంపై మీకు అవగాహన ఉంటే చర్చ ఎప్పుడు పెడతారు చెబితే టిఆర్ఎస్ పార్టీ విప్ గా చర్చకు నేను వస్తాను..? మీరు సిద్ధమా...? ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడడం చూస్తుంటే చట్టాలు వారి చేతుల్లో ఉన్నట్లు, విచారణాధికారి లేనట్లు తీర్పు వారే చెబుతారు. అబద్దాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మాపై, ఆ పార్టీపై అనేకమార్లు విచారించారు. ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తే లేదు. కంచ గచ్చిబౌలి విషయంలో ఎటువంటి కుంభకోణం జరగకపోతే సిబిఐ వంటి విచారణ సంస్థలను విచారణ చేపట్టమని ప్రభుత్వం లేఖలు రాయండి. అప్పుడు నీ నిజాయితీ బయటపడుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాలను బేకాతారు చేసి సర్కార్ అరాచకం చేస్తుంది. దీనిని ప్రజలు గమనిస్తున్నారు. పదివేల కోట్ల నిధుల సమీకరణ పై ప్రభుత్వంలోని ఒక్కొక్కరు ఒకలా మాట్లాడుతున్నారు. పిసిసి అధ్యక్షులు ఈ నిధులను రుణమాఫీ కోసం వినియోగిస్తున్నట్లు చెబుతుండగా, రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ నిర్మాణం కోసం ఈ నిధులు అనడంలో అసలు ఎవరిది నిజం, ఎవరిది అబద్ధం అనేది ప్రజలకు తెలియజేయాలి. మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తోక ముడుచుకొని పోయిర్రు. ప్రభుత్వం ఎంతలా దిగజారింది అంటే.? పీకల్లోతుల్లో ఇరుక్కుపోయారు. వారి పార్టీని వారే నమ్మే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిగా వచ్చిన మీనాక్షి నటరాజన్ గారు సూపర్ సీఎంగా అవతరించారు. సిఎం ని నమ్మలేక ప్రభుత్వం చేసే తప్పులను సరిదిద్దుతున్నారా.? సవరిస్తున్నారా అనేది ప్రజలకు తెలియజేయాలి. గతంలో కేసీఆర్ గారు ఆస్తులను పరిరక్షించి, పెంచి రాబోయే తరాలకు అందిస్తే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ ఆస్తులను అమ్ముకుంటూ ఆస్తులనుకూడా పెట్టుకుంటున్నారు. కేటీఆర్ ఫార్మాసిటీ ఏర్పాటుకై 17వేల ఎకరాలను సేకరిస్తే, మేము అధికారంలోకి రాగానే రైతుల భూములను తిరిగి వారికే అప్పగిస్తామని చెప్పి గద్దెనెక్కిన తర్వాత రియల్ ఎస్టేట్ అందజేస్తున్నారు ముఖ్యమంత్రి . ఆర్టీఐ ద్వారా గతంలో రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రియల్ ఎస్టేట్ దందా చేసినరు. ఇప్పుడు అధికారికంగా ప్రభుత్వపరంగా ప్రజల భూములను కొల్లగొడుతున్నారు. దీనిని ఆధారాలతో ప్రశ్నిస్తే కేటీఆర్ ని, హరీష్ రావు ని భయపెట్టే ధోరణిలో పీసీసీ ప్రెసిడెంట్ వ్యవహరిస్తున్నారు. పదివేల కోట్ల రూపాయల నిధుల సమీకరణకై 170 కోట్లను కమీషన్ ఏజెంట్ కి ఇచ్చినామని చెబుతుండడం చూస్తుంటే ప్రభుత్వం ఎంతలా దిగజారిందో తెలుస్తుంది.గతంలో ఎన్నడూ లేని విధంగా పదివేల కోట్ల రూపాయలు టీజీఐఐసీకి ఐసిఐసిఐ బ్యాంకు ద్వారా వచ్చినట్లు మా నాయకులు చెప్పగానే మేము ఎటువంటి మాటుకే చేయలేదని ఆగమేఘాలపై బ్యాంకు స్టేట్మెంట్ ఇచ్చింది. నిజంగా మాటుకే చేయకపోతే అసెంబ్లీ సాక్షిగా మా పార్టీ తరపున అడిగిన ప్రశ్నకు 400 ఎకరాల భూమి తాకట్టు పెట్టి పదివేల కోట్ల రూపాయలు సమీకరించామని మీరు చెప్పిన మాట అబద్దామా అనే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.ఒకరేమో 400 ఎకరాల భూమి విలువ టీజీఐఐసీ జీవో ఎం.ఎస్.నెంబర్ 54 ద్వారా75 కోట్లు అని చెబుతుంటే, మంత్రి శ్రీధర్ బాబు మాత్రం ఆ భూమి విలువ 52 కోట్లు అని చెబుతుండడం.. ఇవన్నీ గమనించిన కేటీఆర్ గారు స్పష్టంగా ఆధారాలతో ప్రభుత్వ భూ కుంభకోణాన్ని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక ప్రభుత్వంలోని కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీనిపై శ్వేత పత్రం విడుదల చేయండి లేదా విచారణను కోరుతూ చర్ల సంస్థలకు లేఖ రాయండి.ఇది ట్రైలర్ మాత్రమే. సినిమా ఇంకా ఉంది. రాష్ట్రంలోని ఒక బిజెపి ఎంపీ, సీఎంకి సహకరిస్తున్నారు. యావత్ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా బిజెపి – కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రంలో ఎలా నడుస్తుందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయాలపై ఏ చేర్చకైనా మేము సిద్ధం. నీకు దమ్ము ధైర్యం ఉంటే విచారణను కోరండి. మీ నిజాయితీని నిరూపించుకోండి.

### గోపీనగర్‌లో హనుమాన్

# శోభాయాత్ర

- శేరిలింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 12:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపినగర్ లో శ్రీ హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ హనుమాన్ జన్మోత్సవం వేడుకలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని శోభయాత్ర ప్రారంభిచారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని పట్ల హనుమంతునికి ఉన్న అచంచలమైన భక్తి మనందరికీ ఆదర్శం అన్నారు. భక్తి ఉంటే ఎంతటి కష్టమైనా సులువుగా దాటగలమని ఆయన జీవితం మనకు నేర్పుతుంది న్నారు. ఆయన ధైర్యం, సాహసం అసామాన్యం అని ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా పోరాడే తత్వాన్ని మనం ఆయన నుండి నేర్చుకోవాలని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని గొప్ప గుణాలను మన జీవితంలో ఆచరించడానికి ప్రయత్నిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, చంద్రమోహన్, కిషోర్ ముదిరాజ్, కేశవులు, పుట్ట వినయ్ గౌడ్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులను తన వారిగా భావిస్తూ బోధన చేయాలి

- కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- కెపిహెచ్‌బి కాలనీ సునీత మెగా స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బండి

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 12, నవభూమి ప్రతినిధి:** ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తన సొంత పిల్లల్లా భావించి బోధన చేసే విధానాన్ని అవలంబిస్తే విద్యారంగంలో అమూల్యమైన మార్పులు కలుగుతాయని కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం కెపిహెచ్బి కాలనీ ఫంక్షన్ హాల్ సమీపంలో నూతనంగా నిర్మించిన సునీత మెగా స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...ఈనాటి సమాజంలో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని, ఇలాంటి సమయంలో ఉపాధ్యాయులు కేవలం బోధనకే పరిమితం కాకుండా, వారిలో భరోసా పెంపొందించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. బోధనను ఒక విధంగా సేవగా భావించి, విద్యార్థులకు మానవీయ విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అలాగే ప్రపంచం వేగంగా మారుతోందని, టెక్నాలజీ, ఇంటర్నెట్ ద్వారా విద్యకు నూతన ప్రమాణాలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ మార్పులను ఉపాధ్యాయులు అర్థం చేసుకుని, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నూతన పాఠశాల సదుపాయాలను పరిచయం చేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేలా స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రతినిధులు, సునీత, విజయలక్ష్మీ, శివ చౌదరి, నలినీ కాంత్, గోవిందు, అస్లాం, ఫణి కుమార్, అశోక్, జ్యోతి, సంధ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.





## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న హిందు బిందువులు,బైకు ర్యాలీ



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**హిందూ బంధువులందరికి హనుమాన్ జన్మోత్సవా శుభాకాంక్షలు ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ దొమ్మర పోచంపల్లి గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందిఈకార్యక్రమంలోకార్యనిర్వాహకులు సంతోష్ విశాల్ యాదవ్ మధు ముదిరాజ్ రాజు ముదిరాజ్ గణేష్ రవి మరియు బిజెపి నాయకులు అనబోయిన మల్లేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి కిషోర్ రెడ్డి నరేందర్ రెడ్డి ,రాము గౌడ్ తిరుపతిరెడ్డి టిఆర్ఎస్ నాయకులు సాయి యాదవ్ వెంకటేష్ యాదవ్ హనుమాన్ భక్తులు పాల్గన్నారు

## పోటీ ప్రపంచంలో కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తా

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ -ఏప్రిల్ :12:(నవ భూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ స్వాగత్ గ్రాండ్ నందు శ్రీ చైతన్య అకాడమీఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జేఈఈ నీట్ పరీక్షలల్లో విజయం సాధించేందుకు ఏ విధంగా సన్నద్ధం కావాలో తెలియజేస్తూ ఏర్పాటుచేసిన మోటివేషనల్ సెమినార్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుదేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే ఎప్పటికప్పుడు మనల్ని మనం అప్గ్రేడ్ చేసుకుంటూ ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగగలం. విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య అనేది ఎంతో కీలకమని భవిష్యత్తును బంగారు మయంగా మార్చుకునేందుకు ఇది అత్యంత కీలకమైన సమయమని, ఈ సమయంలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, ఇన్ఫినిటీ లెర్న్ సీఈవో ఉజ్వల్ సింగ్, ఇన్ఫినిటీ లెర్న్, శ్రీ చైతన్య అకాడమీ సిఓఓ శేషగిరి రాజు పాల్గొన్నారు.

## నిజాంపేట్‌లో జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అభియాన్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ప్రతి డివిజన్లకు కాలినడకతో ప్రజల మధ్యకు వెళ్లి మన దేశం గొప్పతనం మన రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంది. దీనిలో భాగంగా 9వ రోజు) నిజాంపేట్ 27,28,29,30వ డివిజన్లలో పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం గొప్పతనం తెలుపుతూ ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే ఈ కార్యక్రమానికి మాతోపాటు మీరందరూ పాల్గొని మీ వంతుబాధ్యతనుమీరు నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వపడుతున్నాము అని తెలపడం జరిగింది. మరియు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మీకు మేమున్నాం అనే హామీని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా, జ్యోతి,సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి ఏలూరు సత్య నాన, లింగాలగంగాధర్, కృష్ణమరాజు,మామిళ్ళపల్లి శ్రీనివాస్, పంగా శ్రీనివాసరావు, వరగాని వాసు, అంజాద్, మల్లికార్జున్, లడ్డు, సాయిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్, హర్యానాయక్,శ్రీశైలం యాదవ్, నారాయణరెడ్డి, జగ్గా మధుసూదన్ రెడ్డి, గూడూరు మురళి ,రఫత్,కోటేశ్వరి,శ్రీనివాస్ రాజు మీసాల రాజు ప్రభాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, నరసింహారెడ్డి, హరిబాబు, సురేందర్,రఘు, ప్రేమ్ కుమార్, సురేష్ యాదవ్, పితాని శ్రీనివాసరావు, బాలకృష్ణ, లక్ష్మణ్, నర్సింగ్, గిరీష్, సురేష్, మహిపాల్, అల్లాడి మహేష్, దినేష్, గౌన్, కిషోర్, గోపాల్, రామానాయుడు, కృష్ణ,క్రాంతి,తులసీదాస్, లోకనాథం, సురేందర్, సుబ్బు, ఆంజనేయ వర్మ, రమేష్, సత్యనారాయణ రెడ్డి,యాదయ్య,గోలి శ్రీను, సరిత రెడ్డి,మార్తమ్మ, నగీన, ధనలక్ష్మి, రమా,ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, స్వరూప, శ్రీదేవి, యశోద, గిరిజ కుమారి,లక్ష్మమ్మ,కరుణ, సునీత, లక్ష్మి, నవ్య, లక్ష్మి, కాళీమా, విజయలక్ష్మి,రమేష్, సుబ్బిరామిరెడ్డి, ఫిలిప్స్, కుమార్,జి కృష్ణ,రాజు యాదవ్,పుల్లయ్య,యాదయ్య మరియు మాజీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొలన్ రాజశేఖర్ రెడ్డి నిజాంపేట్ లో వెలిసినటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్నిలో దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా సీనియర్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, ఏలూరి సత్యనాని,వరగానివాసు,శ్రీదేవి,నవ్య,రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రలో నాయకులు




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**శ్రీరాముని పట్టాభిషేకం సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట, వెంకటరామిరెడ్డి నగర్, గాంధీనగర్, చింతల్, అంబేద్కర్ నగర్ పలు బస్తీలలో,కాలనీలో నిర్వహించిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, శ్రీ రామ చంద్రుని శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నా నన్నారు. శ్రీ హనుమాన్ శోభాయాత్ర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి , బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు నందనం దివాకర్ , యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి రోజు భక్తులకు మజ్జ పంపిణీ

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**నియోజక వర్గం పరిధిలో గాజులరామారం కైసర్ నగర్ లో హనుమాన్ జయంతి సందర్భంగా నయూం భాయ్ ఆసిఫ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు గాజులరామారావు కార్పొరేటర్ రావుల శేషగిరి సాయినేత శ్రీనివాస్ రెడ్డి మురళీకృష్ణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు



## చదువును నిరాకరించిన బ్రాహ్మణులకే

# చదువును అందించిన జ్యోతిబా ఫూలే

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి)** మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం బీసీ హక్కుల సాధన సమితి,దళిత హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను శ్రీనివాస్ నగర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద బీసీ నాయకులు కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జ్యోతిబాపూలే కంటే ముందు ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి బ్రాహ్మణులు చదువును నిరాకరించడం వల్ల విద్యకు దూరమయ్యారని జ్యోతిబాపూలే తన తండ్రి సహకారం వల్ల చదువుకొని సమాజంలో అసమానతలకు కారణం విద్య లేకపోవడం అని భావించి అందరికీ చదువును అందించాలని లక్ష్యాన్నిపెట్టుకొని ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువును నేర్పించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పాఠశాలను ప్రారంభించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. మహాత్మ జ్యోతిబాపూలే అన్ని వర్గాల వారికి చదువులు చెబుతుంటే తట్టుకోలేని బ్రాహ్మణులు వారి తండ్రి దగ్గరికి వెళ్లి నీ కుమారుడు అందరికీ చదువు చెప్పడం ధర్మ వ్యతిరేకమని కాబట్టి చదువును చెప్పవద్దని లేకపోతే ఇంటి నుంచి పంపియాలని హెచ్చరించారు, ఇదే విషయాన్ని జ్యోతిబాపూలే తండ్రి జ్యోతిబాపూలే గారికి చెప్పితే ప్రజలకు చదువు చెప్పడమే తన లక్ష్యమని ఇంటి నీ సైతం వదులుకొని ప్రజల కోసం బ్రాహ్మణులు భౌతిక దాడులకు, మానసికపరమైనటువంటి దాడులకు, ఆర్థికపరమైన దాడులకు దిగినా బెదరకుండా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆరోజు పాఠశాలలు ప్రారంభించి చదువు చెప్పడం వల్లనే నేడు వెనుకబడిన కులాల వారికి అందరికీ చదువు లభించిందని, ఈ చదువు వల్లనే నేడు అందరూ సమాన స్థాయికి చేరుకుంటున్న సందర్భంలో తట్టుకోలేని బ్రాహ్మణ వర్గం మరొకసారి ప్రజలను మతం పేరుతో, దేవుళ్ళ పేరుతో మనసులో చోప్పించి ప్రజలకు కావలసినటువంటి విద్య గురించి ఆలోచించకుండా చేస్తున్నారని, ఈ కుట్ర తెలియకుండా అమాయకులైనటువంటి యువకులు, ప్రజలు మత రాజకీయాల వైపు మల్లుతున్నారని, ఈ విషయాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం అందరిపైనా ఉన్నదని అన్నారు. ప్రజలు తమ మతాన్ని తమ దేవుళ్ళను తమ సంస్కృతిని కాపాడుకోవాలంటే ముందుగా అందరికీ విద్యా అందించాలని ఆ విషయాన్ని నేటి పాలకులు ఆ విషయాన్ని చెప్పకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విద్యను అందించడమే సమాజంలో సమానత్వం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయడమే మహాత్మ జ్యోతిబాపూలేకు మనం ఇచ్చే అసలైన నివాళులు న్నారు ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఉమామహేష్, వి శ్రీనివాస్, ప్రవీణ్, రాములు, సహదేవ రెడ్డి,బాబు, సదానంద్, వెంకటేష్,సాయిలు, శేఖర్, నరసింహారెడ్డి, యాకూబ్, ఇమామ్, నర్సయ్య,హరినాథ్, యాదయ్య, యాకూబ్, ప్రభాకర్, సుంకిరెడ్డి, సామెల్,చంద్రకాంత్, జర్నలిస్టులు మోహన్ బైరాగి, డప్పు రామస్వామి, వెంకట్, పాల్గొనగా ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయకత్వంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు భాస్కరా చారి, వాసు, బాలరాజ్, చందులు తమ ఆటపాటలతోటి ఉత్తేజపరమైనటువంటి పాటలను ఆలపించారు.




## పాతతరం జర్నలిస్టు నిలువుటద్దం

# నాగరాజు కన్నుమూత

- నాగరాజు మృతికి రాజకీయ నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధుల సంతాపం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి :** తెలంగాణ జర్నలిస్టు వర్గాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ జర్నలిస్టు, కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన నిలువుటద్దం నాగరాజు కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం ఉదయం రాందేవ్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 68 సంవత్సరాలు. అదృష్టాన్ని ఆశ్రయించకుండా, నిజాయితీతో, ప్రజాసేవే ధ్యేయంగా జర్నలిజాన్ని అంకితభావంతో నిర్వర్తించిన నాగరాజు పాత తరం విలేఖరుల్లో ఒకరు. ప్రజల సమస్యలు, రాజకీయ విశ్లేషణలు, సామాజిక అంశాలపై స్పష్టమైన మాటలు చెప్పే పాత్రికేయుడిగా ఆయన పేరు సంపాదించారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, దిన పత్రికలతో పాటు ఈటీవీ, జెమినీ టీవీల్లో పనిచేశారు. ప్రత్యేకించి జెమినీ టీవీలో ధర్మ పీఠం పేరిట ప్రసారమైన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమం ద్వారా అనేక మంది రాజకీయ నాయకులను ముఖాముఖీ ప్రశ్నించిన ఘనత ఆయనదే. ఆయన స్థాపించిన 'నిలువుటద్దం' పత్రిక ద్వారా మూడున్నర దశాబ్దాలకు పైగా ఎడిటర్ గా నిర్భయంగా, నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ, అనేక అధికార కుంభకోణాలను వెలికి తీశారు. పలు పత్రికల ప్రతినిధులతో ఆయనకు పరిచయాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు సంఘ అధ్యక్షులుగా నాయకత్వం వహిస్తూ విలేఖరుల హక్కుల కోసం పోరాడారు. నాగరాజు మృతి పట్ల పత్రికా ప్రపంచంలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. ఆయన సేవలు మరవలేనివని సీనియర్ జర్నలిస్టులు చెబుతున్నారు. అనేక రాజకీయ నాయకులు, సంఘాల ప్రతినిధులు ఆయన మృతికి సంతాపం తెలియజేశారు. కూకట్ పల్లిలోని పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పలువురు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ఈ విషాద సమయంలో ధైర్యం ప్రసాదించాలని పత్రికా వర్గాలు ఆకాంక్షిస్తున్నాయి.



# ధైర్యమ్ పరాక్రమానికి మారుపేరు హనుమాన్: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)-** జగద్గిరి గుట్ట డివిజన్ లోని సలాసర్ దేవాలయం వద్ద హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం శోభాయాత్ర ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, బ్రహ్మానంద చారి, మహేందర్, పాపిరెడ్డి, బసవేశ్వర్, ఆజమ్, మనోజ్, నాని, నరేష్, త్రివేణి, హిందూ వాహిని కుత్బుల్లాపూర్ బాగ్ సభ్యులు శ్యామ్, రవి, సంతోష్, ప్రతాప్, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమంత్‌ని దయతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమిప్రతినిధి )** రంగారెడ్డి డివిజన్ వెంకట్ రాంరెడ్డి నగర్ గూడన్ మెట్ లో హనుమాన్ జయంతి సందర్భంగా కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం శోభాయాత్ర ర్యాలీని ప్రారంభించారు.

# శ్రీ ఎస్‌పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లలిత హాస్పిటల్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్

**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 12:(నవభూమి)** నియోజక వర్గం 125 డివిజన్ లెనిన్ నగరలో రేపు ఉదయం 9 గంటలకు ఉచితమెడికల్క్యాంప ప్రారంభించ బడుతున్నది. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించు కొనవలసినదిగా ఎస్ పిఆర్ చార్టబుల్ ట్రస్ట్ చైర్మన్ సోంటి పున్నారెడ్డి తెలిపారు.



# శ్రీ భక్త ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..అనంతరం పండితుల వేదమంత్రాల మధ్య స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఈ రోజు హనుమాన్ జయంతి సందర్భంగా గాజులరామారంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు, అనుగ్రహం, స్వామి వారి చల్లని దీవెనలు నియోజవర్గ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో సారా నాగేంద్ర వర్మ, యాంసాగర్, గోమారం లక్ష్మ రెడ్డి, రామకృష్ణ, యశ్వంత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవికిరణ్, సాయి కిరణ్ రెడ్డి, హేమంత్, శ్రీరాములు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్-ఏప్రిల్12: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ని యోజకవర్గంలో. గాజులరామారం డివిజన్ పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా మజ్జిగలు పంపిణీ హిందు వాహిని మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో రషీద్ బేగ్ నవాబ్ బాయ్ సాయి నేత శ్రీనివాస రెడ్డి గహ పాపాని కృష్ణ మురళీకృష్ణ ఎర్ర శ్రీను శ్రీనివాస్ చందు పులి రాజు నరేష్ గౌడ్ ఆనంద్ భరత్ కుమార్ రవి సాయి రెడ్డి నవీన్ జగదీష్ గుప్తా అనిల్ మధు రాజు ప్రశాంత్ మంజు నాథ్ సిద్ధిరాములు సాయి ప్రవీణ్ రాజు సురేష్ శ్రీకాంత్ నర్సింగ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నుభూమి ప్రతినిధి)**నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.





# అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి-ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ఆ భజరంగభళీ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. ఆంజనేయస్వామి ప్రజలందరిని అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో జీవించేలా చల్లంగా చూడాలన్నారు.ఖఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే నాగేష్, కాలే గణేష్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, బాల మల్లేష్, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేటలో వైభవంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు

## పాల్గొన్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 12:** హనుమాన్ జయంతి పర్వదినంను పురస్కరించుకుని హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా వేడుకలు జరిగాయి. హనుమాన్ జన్మోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో.. ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో.. అక్కడ హనుమంతుడు ఉంటాడు.. అని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామిని మించిన భక్తుడు లేడంటూ శ్రీ రామచంద్రుడు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న భాగ్యశాలి అని పేర్కొన్నారు. రామాయణానికి ఓ నిండుదనాన్ని తీసుకు వచ్చాడని, సుగ్రీవుడిలో కదలిక తీసుకువచ్చి అతని సైన్యాన్ని ముందుకు నడిపించడంలోనూ లంకలో ఉన్న సీతమ్మ ఆచూకీ తెలుసుకోవడంలోనూ, వారధి నిర్మించడంలోను, యుద్ధరంగాన లక్ష్మణుడు మూర్ఛ పోయినప్పుడు 'సంజీవిని' పర్వతాన్ని పెకిలించి తీసుకు రావడంలోను హనుమంతుడు కీలకమైన పాత్రను పోషించాడని వివరించారు. అందుకే హనుమంతుడులేని రామాయణాన్ని అస్సలు ఊహించలేము అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్, భక్తులు, పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

## అనురాధ బీబీనగర్ బిజెపి ఓబీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్,,,,,,,



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 12 ఏప్రిల్ :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 13 నుండి 25 వరకు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు విచ్చేసి విజయవంతం చేయాలని, అనురాధ బీబీనగర్ బిజెపి పార్టీ శ్రేణులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులకు పిలుపునిచ్చారు, ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యక్తి కాదని ఒక శక్తి అని అన్నారు భారత రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు హక్కులను విధులను కల్పించారన్నారు, దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అంతటి గొప్ప మహానుభావుడి, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఆయనకు నివాళులు అర్పించడమే నిజమైన నివాళి అని అన్నారు.

# హైదరాబాద్‌లో తమ అతిపెద్ద మోటర్ సైకిల్స్ డీలర్‌షిప్‌ను కొంపల్లిలో ప్రారంభించిన జావా యెజ్డి మరియు బిఎస్ఎ




ఖైరతాబాద్ ,ఏప్రిల్ 12( నవభూమి ప్రతినిధి),:భారతదేశంలోని ఉత్సాహపూరితమైన మోటర్‌సైకిల్ బ్రాండ్ అయిన జావా యెజ్డి మోటర్‌సైకిల్స్, ఈరోజు హైదరాబాద్‌లో తమ అతిపెద్ద డీలర్‌షిప్‌ను కొంపల్లిలో ఘనంగా ప్రారంభించింది. కొంపల్లి లో ఏర్పాటు చేసిన ఈ సౌకర్యం, మోటర్‌సైక్లింగ్ ప్రేమికులకు విస్తృత శ్రేణి మోటర్‌సైకిళ్లు, ప్రీమియం సేవల అనుభవం , అసమానమైన కస్టమర్ అనుభవాన్ని అందిస్తుంది.కంపెనీ ఇప్పుడు హైదరాబాద్‌లో తమ 7వ డీలర్‌షిప్ – రివెక్స్‌పీరియన్స్ మోటో –ను క్లాసిక్ లెజెండ్స్ కుటుంబంలోకి స్వాగతించింది. ఈ కొత్త డీలర్‌షిప్ బ్రాండ్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఇది జావా మరియు యెజ్డి వంటి క్లాసిక్ బ్రాండ్‌ల వాసులు నుంచి అందుకున్న ప్రేమ మరియు ప్రతిస్పందనను ప్రతిబింబిస్తుంది. ఈ డీలర్‌షిప్ జావా, యెజ్డి మరియు బిఎస్ఎ మోటర్‌సైకిల్స్ యొక్క పూర్తి శ్రేణిని ప్రదర్శిస్తుంది. అమ్మకాలు మరియు అమ్మకాల తర్వాత సేవలతో సహా వాహనాలకు సంబంధించిన సేవలను అందిస్తుంది. క్లాసిక్ లెజెండ్స్ సీబీఓ శ్రీ శరద్ అగర్వాల్ తన సంతోషాన్ని పంచుకుంటూ , “హైదరాబాద్ మాకు ప్రాముఖ్యత కలిగిన నగరం. క్లాసిక్ మోటర్ సైకిళ్ల పట్ల ఈ నగరవాసులు చూపుతున్న ప్రేమ అపూర్వం . రివెక్స్‌పీరియన్స్ మోటోను మా కుటుంబంలోకి స్వాగతించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ కొత్త డీలర్‌షిప్ అత్యుత్తమ మోటర్‌సైక్లింగ్ అనుభవాలను అందించడంలో, జావా, యెజ్డి మరియు బిఎస్ఏ మోటర్‌సైకిళ్లకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో మా నిబద్ధతకు నిదర్శనం” అని అన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



అల్వాల్, నవ భూమి ప్రతినిధి, ఏప్రిల్ 12 :బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం టెంపుల్ అల్వాల్ అనుబంధ దేవాలయమైన ఆంజనేయస్వామి శనివారం ప్రాంగణమున అన్న ప్రసాద వితరణ గావించారు ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా గోపాల్ సైన్ చర్ ఈవో మఠం వీరేశం సిబ్బంది వెంకట్ రెడ్డి సురేందర్ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ బొల్లారం జనప్రియ వద్ద రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి మంజూరు పట్ల టిఆర్ఎస్ నాయకుల హర్షం

## మల్కాజ్గిరి శాసనసభ్యుడు మరి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అల్వాల్ , నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 12: చాలా కాలంగా మచ్చ బొల్లారం జనప్రియ హౌసింగ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేయించిన మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి అల్వాల్, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. 133 డివిజన్ మచ్చ బొల్లారం జనప్రియ వద్ద ఆర్ యు బి కి అభివృద్ధి పనుల తన శక్తి మేర కృషిచేసి పనులకు అనుమతి పొందిన దృష్ట్యా కృతజ్ఞత భాగంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మచ్చ బొల్లారం డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు జన ప్రియ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్డు ట్రాఫిక్ వలన ఇబ్బందులకు గురికాకుండా రైల్వే అధికారులతో మాట్లాడి గత 25, 30 ఏళ్ల నుండి ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే ప్రయత్నము చేసి ఆర్ యు బి పనులకు అనుమతి తీసుకొచ్చిన శుభ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ డోలి రమేష్, శోభన్ బాబు ,పవన్ కుమార్ ప్రశాంత్ రెడ్డి ,రవీందర్ రెడ్డి నర్ల సురేష్ ,సతీష్, తిరుపతిరావు, వెంకటేష్ యాదవ్ ,సందీప్, జగన్మోహన్ రెడ్డి రహమతుల్లా ఖాన్ జావిద్, అశోక్, సత్యనారాయణ రవికుమార్, సులోచన ,హరిత మొదలు వారు పాల్గొన్నారు.

# కొత్త బస్సు హనుమాన్ జయంతోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి





అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 12 :వెంకటాపురం కొత్త బస్తి హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఆలయ నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ప్రేమ్ కుమార్ ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. రాజీవ్ వీ కర్ సెక్షన్ లో హనుమాన్ జయంతి వేడుకలు వాడవాడలో ఘనంగా నిర్వహించుకున్నారు ప్రతి ఆలయంలో అన్నప్రసాద వితరణ జరిగింది రాజీవ్ వీకర్ సెక్షన్ ఆల్వాల్ చెట్ల రవి వెంకటేష్ గౌడ్ హనుమంతు పాల్గొన్నారు. మారుతి నగర్ లో హనుమాన్ జయంతి సందర్భంగా మారుతి నగర్ రోడ్డు జరిగిన ఉత్సవాళ్ళో సబితా అనిల్ కిషోర్ కార్పొరేటర్ కాలనీ వాసులు సాయి కిరణ్,అరుణ్ టిఆర్ఎస్‌నాయకులు జమ,జనార్దన్,రము,జేడీ నర్సింగ్,జంధర్,రాజు, శంకర్,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు







అల్వాల్ , నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 12 : హనుమాన్ జయంతోత్సవాల సందర్భంగా అల్వాల్ మల్కాజ్గిరి లో జరిగిన పూజా కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు పాల్గొని పూజలు నిర్వహించారు . శనివారం ఓల్డ్ ఆల్వాల్ శ్రీ బాలాజీ దేవాలయం జరుగుతున్న పనులను పరిశీలించారు. తర్వాత హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు కార్యక్రమంలో మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ , అల్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్ష్మీకాంతరెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# అల్వాల్లో జరిగే జిల్లాస్థాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

అల్వాల్, నవ భూమి ప్రతినిధి, ఏప్రిల్ 12: :అల్వాల్ వెంకటాపురం కొత్త బస్సులో జరిగే విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ విజిలెన్స్ కమిటీ సభ్యులు బిట్ల వెంకటేశం , పాకాల అశోక్, దుంపల స్వర్ణ గిరి లు కోరారు. శనివారం ఏసీపీ రాములు , ఆల్వాల్ సి ఐ రాహుల్ దేవ్ , రెవెన్యూ అధికారులు , జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొని సభ ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలో జిల్లాస్థాయిలో అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం కొత్తబస్తీ వద్ద ఉన్న కమ్యూనిటీ హాల్ వద్ద జయంతి ఉత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు , ప్రభుత్వ శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి , హైదరాబాద్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, శాసనమండలి సభ్యులు శంబిపూర్ రాజు , నవీన్ రావు , ఏవీఎస్ రెడ్డి, సురభి వానిదేవి లు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు . సమావేశానికి మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహిస్తారు . విశిష్ట అతిథులుగా కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేకానంద, కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరపు కృష్ణారావు , మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ గుమ్మడి వి వెన్నెల లు పాల్గొనగా ప్రత్యేక అతిథులుగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి , మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి , తో పాటు మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు పాల్గొంటారని కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు సభా వేదిక పైకి ఆహ్వానిస్తారని వారు వివరించారు. విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ కుట్రలను ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఏర్పడింది

## కూకట్ పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12, (నవభూమి ప్రతినిధి) :** దేశ ప్రజల హక్కులను హరిస్తూ, చరిత్రను తిరగరాయాలని ప్రయత్నిస్తున్న బీజేపీ కుట్రలను ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఏర్పడిందని కూకట్ పల్లి కాంగ్రెస్ యువ నాయకుడు గాదె శివ చౌదరి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం ప్రతి డివిజన్లో ప్రతిరోజూ జోష్‌తో కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ నేతృత్వంలో ఏర్పాటు చేశారన్నారు. పార్లమెంట్‌లోనే గాంధీజీ, అంబేద్కర్ లాంటి మహానుభావుల పట్ల అవమానకర వ్యాఖ్యలు వెలువడుతున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాజ్యాంగాన్ని సవరించాలన్న కుట్రలు జరుగుతున్నాయని, సామాజిక న్యాయానికి బలమైన పునాది అయిన రిజర్వేషన్లను తొలగించాలన్న దుష్ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందాం. రిజర్వేషన్లను కాపాడుకుందాం. మన హక్కుల కోసం పోరాడుదామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీల రిజర్వేషన్లు బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ దేశ ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా ఐక్యంగా నిలవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

# బాలానగర్ ఓల్డ్ విలేజ్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, ఏప్రిల్ 12, (నవభూమి ప్రతినిధి) :** హనుమాన్ జయంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్‌లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని అనేక హనుమాన్ ఆలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం నిండా హనుమాన్ జయంతి సందడితో కళకళలాడింది. ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయినగర్ ప్రాంతంలో దాసరి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో, శివాజీ చౌక్ వద్ద ఎర్రోళ్ల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో ఆయన పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం స్వయంగా తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమాల్లో హిందూ బంధువులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సందడితో ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమాలన్నీ శాంతియుతంగా, భక్తి పారవశ్యంలో కొనసాగినట్లు నిర్వాహకులు తెలిపారు.

# తాడు బంద్ ఆజనేయస్వామి దేవాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా కంటోన్మెంట్ పరిధిలోని ప్రతిష్టాత్మకమైన తాడు బంద్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్ , కంటోన్మెంట్ సీఈవో మధుకర్ డి నాయక్ తోపాటు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో లక్ష తమల పాకుల అర్చన

## ప్రత్యేక పూజలు పాల్గొన్న మాధవరం రంగారావు దంపతులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12, (నవభూమి ప్రతినిధి) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో ఉన్న బాగ్ అమీర్ బాలాంజనేయ స్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు వివేకానందనగర్ డివిజన్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్వామివారికి తమలపాకులతో ప్రత్యేక అర్చన చేసి, ఆధ్యాత్మికతలో లీనమయ్యారు. లక్ష తమలపాకులతో స్వామివారికి సేవలర్పించడం చాలా పవిత్రమైన భాగ్యంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. నినాదాలు, భజనలతో భక్తిశ్రద్ధలతో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన దేవాలయ కమిటీకి ఆమె అభినందనలు తెలిపారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ : బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి):**సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ ప్రాంతానికి చెందిన కొడవటి లక్ష్మీ నరసింహ తండ్రి శ్రీనివాస్ రావు (20) ఆరోగ్య పరిస్థితిపై స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వారి ఆర్థిక పరిస్థితి చలించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొడవటి లక్ష్మీ నరసింహకు 3.00 లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించగా ఈరోజు చింతల్ లోని బిఆర్ఎస్పార్టీకార్యాలయంలో సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ గార్లు లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారిని ఆదుకునే నాయకులు, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యేకెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మూడు లక్షల రూపాయలను మంజూరు చేయించడం పేద ప్రజల పట్ల వారికున్న ప్రేమను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు అడప శేషు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట డివిజన్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## వేడుకలకు హాజరైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12, (నవభూమి ప్రతినిధి) :** హిందువుల ఆరాధ్య దేవత, భక్త హనుమంతుని జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం బేగంపేట డివిజన్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యదక్షుడు, భక్తి పరాయణుడు, అపరిమిత ధైర్యశాలి అయిన హనుమంతుని పుట్టినరోజును అందరూ కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. హనుమాన్ విజయాన్ని ప్రాతినిధ్యం చేసే నినాదాలతో భక్తులు ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, టోచర్, అరుణ్, భరత్, నరేష్, పర్వేజ్, రమాదేవి, రాధా తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి:**శ్రీ హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు హనుమాన్ దేవాలయాలను ఎమ్మెల్యే శ్రీగణేష్ దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. శ్రీ హనుమాన్ భక్తికి, బలానికి, తెలివికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవతంలో వచ్చే కష్టాలను దైర్యంగా ఎదుర్కోనే శక్తిని, బుద్దిని హనుమంతుడు ప్రసాదిస్తారని, ఆయన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే తెలయచేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలకు పెద్దఎత్తున వచ్చిన భక్తుల సౌకర్యం కోసం శ్రీగణేష్ పౌండేషన్ ద్వారా మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ మరియు ప్రసాదం పంపిణీ చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12, (నవభూమి ప్రతినిధి) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్‌లోని బాగ్ అమీర్ ప్రాంతంలోని శ్రీ బాలాంజనేయ స్వామి, శ్రీ సాయి బాబా దేవాలయాలలో భక్తిశ్రద్ధలతో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ శ్రీరాముడు కొలువై ఉంటాడో, ఎక్కడ శ్రీరామ నామం వినిపిస్తుందో అక్కడ హనుమంతుడు ఉంటాడన్నారు. రాముడు స్వయంగా ఆలింగనం చేసిన భాగ్యశాలి హనుమంతుడన్నారు. రామాయణానికి నిండుదనం తీసుకువచ్చిన హనుమంతుడు, సుగ్రీవుడికి స్ఫూర్తినిచ్చి సైన్యాన్ని నడిపించారన్నారు. సీతమ్మవారి ఆచూకీ తెలుసుకోవడం, వారధి నిర్మాణం, లక్ష్మణుడి కోసం సంజీవని తేవడం వంటి కీలక పాత్రలు పోషించారన్నారు. హనుమంతుడులేని రామాయణాన్ని ఊహించలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్, విద్యకల్పన గౌడ్, అల్లం మహేష్, పరమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలనగర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి, ఏప్రిల్ 12, (నవభూమి ప్రతినిధి) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బాలనగర్ బస్ స్టాప్ వద్ద శనివారం డివిజన్ యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే హనుమాన్ భక్తులతో ప్రాంతం కిటకిటలాడింది. యువమోర్చా డివిజన్ అధ్యక్షుడు టింకు గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, వీరహనుమాన్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నాన్ని వడ్డిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తి పరవశంలో భక్తులంతా ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం టింకు మిత్రబృందం తరపున వడ్డేపల్లి రాజేశ్వరరావును ఘనంగా సన్మానించి, వారిని ఆహ్వానించి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టింకు గౌడ్ మాట్లాడుతూ, సేవే మన ధర్మం హనుమంతుని ఆశీస్సులతో ప్రతి సంవత్సరం ఇలా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ డివిజన్‌కు చెందిన అనేకమంది బీజేపీ నాయకులు, యువమోర్చా కార్యకర్తలు, టింకు కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న .టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి):**నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం, 126 డివిజన్ జగదిరిగుట్టలో ఏర్పాటు చేసినటువంటి హనుమాన్ జయంతి వేడుకలలో భక్తిశ్రద్ధలతో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మరియు పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయి, హర్భజన్ సింగ్ ,జతన్ సింగ్ ,రాజారెడ్డి ,తదితరులు పాల్గొనడం జరిగినది.



## ధర్మరక్షణకే వినియోగించాలి స్వప్రయోజనాల కోసం వినియోగించవద్దు

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 12:(ను భూమి ప్రతినిధి)**హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని హనుమాన్ దేవాలయంలో నూతనంగా నిర్మించిన 21 అడుగుల హనుమాన్ విగ్రహం మరియు దేవాలయ ముఖ ద్వార ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ... శక్తిని ఎల్లప్పుడూ ధర్మరక్షణకే వినియోగించాలి కానీ స్వప్రయోజనాల కోసం వినియోగించవద్దని కర్తవ్య నిబద్ధతను చాటిన చిరంజీవి హనుమాన్ అని అన్నారు. అనంతరం ప్రైమార్క్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్మించబడిన దేవాలయ ముఖద్వారంను ఆ సంస్థ చైర్మన్ సాంబశివ రావు గారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ సర్పంచ్ బండ నరసింహ, మాజీ కౌన్సిలర్లు భరత్, మైసిగారి వెంకటేష్, అలుగారి సత్యనారాయణ, సగ్గిడి పద్మారావు, శ్రీకాంత్, మైసిగారి శ్రీకాంత్, ఆలయ కమిటీ చైర్మన్ సగ్గిడి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు సగ్గిడి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి మైసిగారి వెంకట్ రావు, సంయుక్త కార్యదర్శి మైసిగారి శ్రీకాంత్, రంగా రావు, నాయకులు ఎల్లుగారి వేణు కుమార్, సగ్గిడి యాదగిరి,రాజేష్, మైసిగారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న: భారత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్- ఏప్రిల్ 12:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గ పరిధి లోని ఎన్.టి,ఆర్ నగర్,జగద్గిరిగుట్ట(హిందూ వాహిని),ఐ.డి.పి.ఎల్లుడెన్మె,శ్రీనివాస్ నగర్,ద్వారక నగర్,అంబేద్కర్ నగర్,డీ నగర్ లలో హనుమాన్ జయంతి సందర్భంగా పలు కాలనీ బస్తీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి హనుమాన్ విజయోత్సవ శోభయాత్ర లో అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



# 'జాతిని కాపాడుదాం,రాజ్యాంగాన్ని కాపాడుదాం

◆ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్షుఖ్‌నగర్‌లో ఘనంగా కార్యక్రమంనిర్వహణ




**నవభూమి:**అఖిల భారత శాంతి మరియు ఐక్యత సంస్థ సహకారంతో, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, దిల్షుఖ్‌నగర్ బ్రాంచ్‌లో “జాతిని కాపాడుదాం %-% రాజ్యాంగాన్ని కాపాడుదాం” అనే శీర్షికతో ఒక అద్భుతమైన అవగాహనా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా, జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యతల పట్ల సంకల్పం కలిగించడం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు,¯ జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్ మరియు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్ హాజరయ్యారు. అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ గారు, %ూ×ుూ% రాష్ట్ర కోఆర్డినేటింగ్ జనరల్ సెక్రటరీ కె.వి.ఎల్ గారు, ప్రసిద్ధ కవి, రచయిత కాచం సత్యనారాయణ గారు, %ూ×ుూ% రాష్ట్ర కార్యదర్శి పల్లి వినయ్ గారు, ఎన్విరామెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవల్లోమెంట్ కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య గారు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మాధవి మేడం మరియు ఉపాధ్యాయవర్గం పాల్గొన్నారు.6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం, అతిథులకి పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలకడం ద్వారా ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు భారత రాజ్యాంగంలోని ముఖ్య అంశాలపై తమ అర్థవంతమైన ఉపన్యాసాలు, ప్రసంగాలు చేశారు. వారు రాజ్యాంగంలో కల్పించబడిన మౌలిక హక్కులు, బాధ్యతలు మరియు ప్రజాస్వామ్య విలువల గురించి అవగాహన కలిగించే విధంగా అద్భుతంగా మాట్లాడారు.అతిథులు విద్యార్థుల స్పష్టతతో కూడిన అభిప్రాయాలను అభినందించారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, విధులు, మన సమాజాన్ని రక్షించే మార్గదర్శక సూత్రాలను వివరించారు. ముఖ్యంగా రాబోయే తరాలకు రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ఉందని వారు గుర్తుచేశారు.చైర్మన్ డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, “విద్య అనేది పాఠ్యపుస్తకాల్లోని విషయాలకే పరిమితం కాకుండా సమాజాన్ని అర్థం చేసుకోవడానికి మార్గం కావాలి. మా పాఠశాలలో చదివే విద్యార్థులు విద్యతోపాటు తమ సామాజిక బాధ్యతలను తెలుసుకుంటూ, ఇంట్లో తల్లిదండ్రులకు సహాయం చేయడం, మొక్కలు నాటడం, పర్యావరణాన్ని రక్షించే కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అంశాలపై మేము వారిని ప్రోత్సహిస్తున్నాం,” అని అన్నారు.ఈ సందర్భంగా యుద్ధాలతో నాశనం అవుతున్న దేశాల ఉదాహరణలు తెలియజేస్తూ, మన దేశం శాంతియుతమైన దేశంగా మిగలాలంటే సమరవాదాన్ని పక్కన పెట్టి, ఐక్యత మరియు శాంతిని అలవర్చుకోవాలని సూచించారు. మన మధ్య మత, కుల, ప్రాంత భేదాలు లేకుండా అందరూ ఒకటిగా ఉండాలని పిలుపునిచ్చారు.“మన రాజ్యాంగాన్ని మనం కాపాడితే, అదే రాజ్యాంగం మనలను కాపాడుతుంది,” అనే శక్తివంతమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు దీపస్తంభాలుగా నిలవాలన్న ఆకాంక్షతో ఈ కార్యక్రమం వారిలో దేశభక్తిని, బాధ్యతను కలిగించింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి మాధవి మేడం మరియు ఉపాధ్యాయ బృందం కీలక పాత్ర పోషించారు.




# ఇదేం ప్రభుత్వం..

## సీఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు స్ట్రాంగ్ వార్నింగ్





**సిద్ధిపేట-నవభూమి:** రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెబుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో సరైన సమయంలో రైతుబంధు, రైతు భీమా ఇచ్చామని గుర్తుచేశారు. ఇవాళ(శనివారం) నంగూనూర్ మండలం రాజగోపాల్ పేటలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం చనిపోయిన రైతులకు రైతు భీమా ఇచ్చిందని, కానీ రేవంత్ ప్రభుత్వం మాత్రం ఇవ్వడం లేదని చెప్పారు. వానకాలం పంటలకు ఉచిత విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వానికి ముందు చూపు లేక పచ్చి రొట్టె విత్తనాలను ఇవ్వడం లేదని అన్నారు. కౌలు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వడగళ్ల వర్షంతో నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని హరీష్‌రావు కోరారు.పంటల భీమా ఇస్తామని ఇంతవరకు రైతులకు పంటల భీమా ఇవ్వలేదని హరీష్‌రావు అన్నారు. గత యాసంగి పంట నష్టం 1350 ఎకరాలని ఇంతవరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భీమా పథకం మూడు నెలల నుంచి ఇవ్వడం లేదని అన్నారు. చనిపోయిన అన్నదాతల కుటుంబాలు రైతు భీమా కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి అలసిపోతున్నాయని చెప్పారు. అసలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ప్రీమియం కట్టలేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తోందని రైతుబంధు పథకాన్ని పూర్తిగా ఇవ్వడం లేదని హరీష్‌రావు మండిపడ్డారు.రైతుబంధు పథకాన్ని వెంటనే రైతులు అందరికీ అమలు చేయాలని హరీష్‌రావు కోరారు. కేసీఆర్ హయాంలో చాలా విత్తనాలు సబ్సిడీలో ఇచ్చామని గుర్తుచేశారు. వానకాలంలో పచ్చి రొట్టె విత్తనాలు రైతులకు అందుబాటులో పెట్టాలని అన్నారు. కౌలు రైతుల కోసం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పెద్దపెద్ద మాటలు మాట్లాడారని.. ఇప్పుడు వారి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. కౌలు రైతులకు పంట నష్టం ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు రెండు రకాల నష్టం జరుగుతోందని.. రైతు బంధు రావడం లేదు.. పంటల భీమా కూడా రావడం లేదని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా చేస్తామని అసెంబ్లీలో బడ్జెట్ నిధులు కేటాయించి మొండి చేయి చూపిందని హరీష్‌రావు మండిపడ్డారు. భీమా చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని అన్నారు. పంటల భీమా చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం తప్పు అని విమర్శించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఏ రైతును అడిగిన 60శాతం రుణమాఫీ పూర్తి కాలేదని అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు. అందరికీ రుణమాఫీ కాలేదనీ తాను అసెంబ్లీలో అడిగితే భట్టి విక్రమార్క వందశాతం పూర్తి అయిందని అన్నారని చెప్పారు. తాను వందశాతం రుణమాఫీ అయితే ముక్కు నెలకు రాస్తానని భట్టి నియోజకవర్గం మధిరలో రైతులను అడుగుదామా అని హరీష్‌రావు ప్రశ్నించారు.సిద్ధిపేట జిల్లాలోనే 12వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని హరీష్‌రావు అన్నారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టి చేయకుంటే రేవంత్ రెడ్డికి పాపం తగులుతుందని విమర్శించారు. ఇప్పటికైనా సంపూర్ణ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్నకోడూరు మండలంలో సుమారు 5300 మంది రైతులకు రుణమాఫీ అయిందని.. మిగతా 7352మందికి రుణమాఫీ కాలేదని చెప్పారు. ఒకవంతు రుణమాఫీ చేశారు.. రెండు వంతులు ఎగ్గొట్టారని విమర్శలు చేశారు. రైతులు చనిపోయి నెల రోజులు అయిన భీమా రావడం లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఉచితంగా విత్తనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో వందల ఎకరాల్లో రేవంత్ రెడ్డి చెట్లు నరికారని విమర్శించారు. రేవంత్ నిర్ణయం వల్ల అధికారులు బలవుతున్నారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి

**వరంగల్-నవభూమిబ్యూరో:** భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి లభించింది. వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. తొలుత పోలీసులు ఈ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ నేతలు కోర్టును ఆశ్రయించారు. కోర్టులో విచారణ కొనసాగుతుండగానే పోలీసులు అనుమతి ఇవ్వడంతో, హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బీఆర్ఎస్ నేతలు ఉపసంహరించుకోనున్నారు.

వరంగల్ కమిషనరేట్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ, బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ సీనియర్ నేతలు పెద్ది మదుసూధన్ రెడ్డి, వినయ్ భాస్కర్ అనుమతి పత్రాలను అందుకున్నారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాల కారణంగా బీఆర్ఎస్ ఆవిర్భవించిందని అన్నారు.తెలంగాణ కోసం, ప్రజల కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపారని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని, రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు.